


'నాకో సహాయం చేసి పుణ్యం కట్టుకో. రాహుల్‌ని ఇక్కడి నుంచి తీసుకు వెళ్లి పో' బ్రతిమిలాడుతున్నట్టు అంది సుజాత. కళ్లల్లో నీళ్లు తిరుగుతుండగా సుజాతను పరిశీలనగా చూశాను.

మబ్బుచాటు నుంచి మసకమసకగా కనిపించే చంద్రుడిలా ఉంది ఆమె. నీరసంగా ఉంది. ముఖంపై విషాదఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎందుకో ఊపిరి అందటం కష్టంగా అనిపించిది.

ఆ ఇంటి వాతావరణం అలా ఉంది.

ఇల్లంతా పట్టపగలే చీకటిగా ఉంది. తలుపులకు, కిటికీలకు వెలుతురు లోపలకు రాకుండా అడ్డుపెట్టారు. ఫ్యాను అతి నెమ్మదిగా తిరుగుతోంది. గదిలో వెలుగుతున్న లైటు కూడా బెడ్‌ల్యాంప్ కన్నా కనాకష్టంగా ఉంది.

'ఈ వాతావరణంలో ఎలా ఉంటున్నావు సుజాత?' అడిగాను. ఆ గది వాతావరణం ప్రభావం నామీద ఎంతగా ఉందంటే, ఏ మాత్రం అవసరం లేకున్నా గుసగుసగా మాట్లాడేను.

సుజాత నిర్లిప్తంగా నవ్వింది.

'నాకు తప్పదు. కానీ, రాహుల్‌ని ఇక్కడినుంచి తీసుకువెళ్లు' అంది.

ఆ ఇంటి బరువు మొత్తం నా గుండెలమీద పడుతున్నట్టు ఒత్తిడిగా అనిపిస్తోంది.

'ఏమైంది సుజాతా? ఏమిటిదంతా?' అడిగాను.

సుజాత నేను ప్రేమించుకున్నాం. కానీ, మా తరానికి చెందిన అనేక ప్రేమికులలా మేము పెద్దల మీద గౌరవంతో వారి మాటలకు విలువనిచ్చాం. మా ప్రేమ అణచి పెట్టుకున్నాం.

సుజాత పెళ్లయిన తరువాత కొన్నాళ్ళు నరకం అనుభవించాను. ఆమెని మరచి పోలేక, ఆమె దరి చేరలేక నేను పడిన బాధ వర్ణనాతీతం. వెనక్కు తిరిగి చూసుకుంటే, అంత భయంకరమైన బాధను నేను నిజంగా అనుభవించానా అని ఆశ్చర్యపోతుంటాను.

పెళ్లయ్యేముందు సుజాతను చివరిసారిగా కలిశాను. మళ్లీ, వారం క్రితం ఆమె నుంచి ఫోను వచ్చే వరకూ, సుజాత ఒక కలగానే మిగిలింది. ఇప్పుడు నా ఎదురుగా ఉన్న సుజాతకూ, నా స్మృతిలో నిలిచిన సుజాతకూ పోలికనే లేదు. ఇక్కడికి రాకుండా ఉంటేనే బాగుండేదనిపిస్తోంది. కానీ, సుజాత రమ్మని పిలిస్తే ఆగగలనా?

'ఏమైంది సుజా? ఏమిటిదంతా?' మృదువుగా అడిగాను మళ్లీ.

నీళ్లు నిండిన కళ్లతో నావైపు చూసింది.

'అదే అర్థం కావటం లేదు. ఏమయిందో తెలియటం లేదు. ఏమౌతోందో తెలియటం లేదు' అంది.

'ఆయనేరి?' ఆమె భర్త పేరు కూడా తెలియదు నాకు.

'వస్తారు. ఆయన వచ్చేలోగా రాహుల్‌ని తీసుకుని వెళ్లిపో' గబగబా అంది.

'ఆయనను గుర్తు చేయగానే ఆమె కళ్లలో కదలిన భయాన్ని, ఆయన గురించి మాట్లాడుతున్నప్పుడు ఆమె స్వరంలో వణుకునీ గమనించాను.

'ఎందుకని? ఏమౌతోందో తెలియకుండా, నువ్వు తీసుకువెళ్ళిపోమనగానే తీసుకువెళ్తానా?' అడిగాను.

'నాతో వాదించకు. నన్నేమి అడగకు' అంటూ ఏడవ సాగింది.

ఎందుకో, ఎవరో నన్ను గమనిస్తున్న భావన కలిగింది. గదంతా కలియ చూశాను.

మసకగా ఉండటంతో వెంటనే కనబడలేదు. కానీ యథాలాపంగా చూసి, కళ్లు తిప్పుకోబోతూ, ఏదో అనుమానం కలిగి, మళ్లీ జాగ్రత్తగా చూశాను.

గుండె ఆగిపోయింది.

లోపల గది కర్టెన్ పక్కకు తొలగి ఉంది. రెండు కళ్లు తీక్షణంగా నావైపే చూస్తున్నా నాకు తెలియకుండానే శ్వాస గట్టిగా పీల్చాను.

నావైపు చూసిన సుజాత నా దృష్టిని అనుసరించింది. ఆమె కళ్లల్లో భయాన్ని స్పష్టంగా చూడగలిగాను.

'రాహుల్... ఇలారా...' ఆమె గొంతు వణుకుతోంది. ఆ పిలుపులో ప్రేమ లేదు. ఆప్యాయత, అనురాగాలు లేవు. భయం ఉంది.

ఆమె పిలిచిన కాస్సేపటికి కానీ, ఆ కళ్లు నా వైపు నుంచి ఆమె వైపు తిరగ లేక కాస్సేపు సుజాతవైపు అలా తీక్షణంగా చూసిన, ఆ అబ్బాయి, కర్టెన్ చాటు నుంచి బయటకు వచ్చాడు మెల్లిగా.

అతడి నడక మామూలుగా లేదు. నిద్రలో ఉన్న వాడి నడకలా ఉంది. అలాగే చేతులు అతి కష్టం మీద శరీరాన్ని అతుక్కున్నట్టు వ్రేలాడు తున్నాయి. ఏమాత్రం బలం లేనట్టు ప్రతి అడుగుకీ కాళ్లు వంగిపోతున్నాయి.

పేరుకి ఎనిమిదేళ్ల వాడే కానీ, ఆ వయసులో ఉండవలసిన జీవం లేదు. చురుకుదనం లేదు. చిలిపితనం లేదు.

భారంగా వచ్చి వాళ్లమ్మ పక్కన కూచున్నాడు.

# చీకటిలో...

హారర్ స్టోరీ



## కస్తూరి మురళీకృష్ణ

ఒక వయసెరిగిన కుర్రవాడు తల్లిపక్కన కూచున్నట్టుంది అది తప్పు. ఎనిమిదేళ్ల పిల్లవాడు తల్లిపై దూకినట్టు లేదు.

నేను ప్రశ్నార్థకంగా చూశాను సుజాతవైపు.

ఆమె నా వైపు చూడటం లేదు. రాహుల్‌వైపు చూస్తోంది. భయంగా

తల్లి నుంచి కళ్లు తిప్పి నా వైపు చూశాడు రాహుల్.

అతని చూపులో ఓ రకమైన తీక్షణత్వం ఉంది. బాణాలు గుచ్చు కుంటున్నట్టు, నిప్పురవ్వలు శరీరాన్ని తాకుతున్నట్టు ఉంది.

'హాయ్...' లేని ఉత్సాహం తెచ్చుకుని పలకరించాలని ప్రయత్నించాను.

రాహుల్ నవ్వలేదు. అసలు ఎలాంటి భావమూ ప్రదర్శించలేదు. నిర్భయంగా చూశాడు. మళ్లీ లేచి భారంగా నడుచుకుంటూ గదిలోకి వెళ్ళిపోయాడు.

సుజాత నెమ్మదిగా రోదించసాగింది.

హృదయ విదారకంగా ఉంది ఆ ఏడుపు

అసలే ఆ గదిలో ఏదో ఒత్తిడి నన్ను నిలువనీయటం లేదు. ఆపై సుజాత ఏడుపు... ఏం చేయాలో తోచలేదు.

కాస్సేపటికి ఏడుపు ఆపింది సుజాత.

'ఇదిగో వీడిలా... ఏమీ పనిచేయడు. ఏమీ మాట్లాడడు. ఒక ఆట లేదు. మాట లేదు. పాట లేదు. ఎప్పుడూ అలా పడి ఉంటాడు. జీవచ్ఛంలా''

'ఏమిటీ సమస్య?' అడిగాను.

'వాళ్ల నాన్న' చెప్పింది.

'అంటే?'

'పెళ్లయిన కొన్నిరోజులు ఆనందంగా గడిచాయి. ఇంతలో కుమార్ ఉద్యోగం పోయింది. అప్పటి నుంచీ నా పీడకల ప్రారంభమయింది'.

'ఉద్యోగం ఎందుకు పోయింది?'

'లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. అయిదు వందల కోసం బంగారం లాంటి ఉద్యోగంపోయింది. అదే సమయానికి వీడు పుట్టాడు'. ఏదో గుర్తు చేసుకోటానికి ఆగినట్టు ఆగింది.

నిట్టూర్చి చెప్పటం కొనసాగించింది.

'ఉద్యోగం పోవటంతో ఆయన కృంగిపోయారు. పూజలు, పునస్కారాలు, శాంతులు అంటూ తిరిగారు. చివరికి పట్టణంలో ఉండటం కష్టం అని ఈ చిన్న ఊరికి వచ్చాం. ఇదిగో ఈ ఇల్లు వాళ్ల తాతగారిది. ఆయన బయట ఏం చేస్తారో తెలియదు. కానీ తిండికి లోటు లేదు. కానీ... ఇక్కడికి వచ్చిన తరువాత ఆయనకి మందుల పిచ్చి పట్టింది'.

'మందుల పిచ్చా? అదేంటి?'

'ఆయన కెమిస్టు కదా. ఇంట్లో ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నారు. రకరకాల పరిశోధనలు చేస్తారు. ఏవేవో మిశ్రమాలను కలుపుతారు. అలా తయారు చేసిన మందు సేవిస్తే ఇక ఏ రోగమూ రావంటారు. ఆహారం అవసరం లేదంటారు. మనిషి సూపర్ మేన్ అవుతాడంటారు'.

'ఏమిటా మందులు?'

'నాకేమీ తెలియదు. వాళ్లిద్దరూ ఆ రసాయనాలు సేవిస్తూ బ్రతుకుతున్నారు. నేను వాటిని తీసుకోనన్నాను. నాకోసం వంట పదార్థాలు తెస్తారు. వంట చేసుకుని ఉంటున్నాను.


'అంటే...'

'అవును. వాళ్లకు ఆయన తయారుచేసే రసాయనాలే ఆహారం. గత పదేళ్లుగా అలానే బ్రతుకుతున్నారు. నేనిలా బ్రతుకలేనని పారిపోవాలనుకున్నాను. కానీ... భయంతో వణికిపోతోంది.

ధైర్యం చెప్పాను. 'భయం లేదు. చెప్పు' అన్నాను అనునయంగా.

'ఆ రోజు... ఆయన లేనప్పుడు రాహుల్‌ని తీసుకుని పారిపోవాలనుకున్నాను. కాని రాహుల్‌ని ఎత్తలేక పోయాను. వాడు రానని ఏడుపు. బలవంతాన లాగబోతే ఎంతపెద్దగా అరిచాడంటే, చుట్టుపక్కల వారు నేను వాడినేదో చేస్తున్నానని పరుగెత్తుకు వచ్చారు. ఆ రాత్రి.... ' మాట్లాడ లేకపోయింది.

'ఏమయింది?' నోరెండి పోతూండగా అడిగాను.



నెమ్మదిగా చీర కాస్త పైకెత్తి చూపించింది.

మోకాళ్ల క్రింద నుండి ఖాళీగా ఉంది.

'అప్పుడర్థమయింది. నేను వచ్చినప్పటి నుంచీ సుజాత ఎందుకు కదలలేదో... కనీసం 'మంచి నీళ్లు కావాలా?' అని కూడా అడగలేదో.

'ఎలా?'

తల అడ్డంగా ఊపింది. 'అడగను. అది గుర్తు చేసుకోలేదు. అందుకే నిన్ను అభ్యర్థిస్తున్నాను. రాహుల్‌ని తీసుకుపో. నా జీవితం ఎలాగో అయిపోయింది. కనీసం వాడినయినా...'

సుజాత మాట సగంలో ఆపి, నోరు తెరచి అలాగే ఉండిపోయింది.

ఆ వైపు చూసిన నా గుండె ఝల్లుమంది.



## మీరే డిటెక్టివ్!?

**నిర్వహణ: అన్య**

### బేకరి

కారులో పక్కవూరికి పోతున్న పోలీస్ ఇనస్పెక్టర్‌కి సడెన్‌గా కడుపు నొప్పి వచ్చింది.

రోడ్డు పక్కనే వున్న బేకరీ ముందు కారాపి, లోపలికెళ్లాడు.

కౌంటర్ వెనక నిల్చున్న ముసలావిడ ఆతృతగా "ఏం కావాలి సార్?" అంటూ అడిగింది.

"అజీర్ణమైనట్టుంది. కాస్త బేకింగ్ సోడా యివ్వమ్మా.

నీళ్లలో కలుపుకుని తాగుతాను" అన్నాడు ఇనస్పెక్టర్.

"మా దగ్గర బేకింగ్‌సోడా ఎందుకుంటుందండీ. మాంచి అల్లం టీ చేసిస్తాను. కడుపు నొప్పి యిట్టేపోతుంది" అన్నది ముసలావిడ.

ఆ తర్వాత – అయిదు నిమిషాలకు, పొగలు కక్కే టీ తాగిన ఇనస్పెక్టర్ కృతజ్ఞతగా 'థాంక్స్' చెప్పాడు. బేకరీ వెనకాల బ్రెడ్డు, కేకులు, పేస్ట్రీలు సప్లై చేసే వ్యాన్ వుంది.

అయితే. ఇనస్పెక్టర్‌నో అనుమానం వేధిస్తూనే వుంది.

డిటెక్టివ్ సలహా అడిగాడు.

"సందేహం లేదు. బేకరీ సోదా చెయ్యండి" అన్నాడు డిటెక్టివ్.

వెంటనే సిబ్బందితో వచ్చి అయిదు గదుల బేకరీ బిల్డింగ్, కొన్ని రహస్య బీరువాలు, నేలమాళిగ సెర్చిచేశాడు ఇనస్పెక్టర్. అతని శ్రమ వృధా పోలేదు. బ్రెడ్లు, కేకులు, పేస్ట్రీల రూపంలో వున్న ప్లాస్టిక్ పాత్రలో దాచిన నాటు సారా లభ్యమైంది.

డిటెక్టివ్‌కు ఆ బేకరీ గురించి ఎందుకు అనుమానం వచ్చింది?

సమాధానం: బేకరీ నిర్వాహకులు రోజూ తప్పని సరిగా వుపయోగించే వంట దినుసు బేకింగ్ సోడా. ముసలావిడ అదే తన దగ్గరలేదంది. అంటే అక్కడ బేకరీ వస్తువులు తయారుకావటం లేదన్నమాట.

అక్కడ ఓ మనిషి నిలబడి ఉన్నాడు. పొడుగ్గా బలంగా ఉన్నాడు. చీకట్లో సరిగ్గా కనిపించీ కనిపించనట్టున్నా. ఆ కండలు, అతడి ముఖంలో క్రౌర్యం స్పష్టంగా తెలుస్తున్నాయి.

అతను మావైపు చూశాడు. 'నన్నెవరు?' అని కూడా అడగలేదు. మౌనంగా లోపలికి వెళ్లిపోయాడు.

సుజాత వైపు చూశాను.

పులిని చూసిన లేడిలా బెదిరిపోతోంది. కాళ్లే వుంటే చంగున దూకి వాయు వేగంగా పరుగెత్తేదని పించింది. సోఫాను రెండు చేతులతో గట్టిగా పట్టుకుంది.

'ఇతనేనా?' అడిగాను.

తల ఊపింది.

'నేను మాట్లాడతాను' అంటూ లేచాను.

'వొద్దు' అన్నట్టు సంజ్ఞ చేసింది సుజాత

నేను పట్టించుకోలేదు. చొరవగా లోపలకు వెళ్లాను.

లోపల...

రాహుల్‌ని ఒళ్లో పడుకోబెట్టుకుని, గ్లాసులోంచి ఏదో తాగిస్తున్నాడు.

'ఏమిటది?' అడిగాను.

అతను నా వైపు చూడలేదు. నేనక్కడ లేనట్టే తన పని తాను చేసుకుపోసాగాడు.

'ఏం తాగిస్తున్నారు?' అడిగాను. అడుగు ముందుకేసి.

అతడు మాట్లాడలేదు. గ్లాసు ఖాళీ అయిన తరువాత దాన్ని పక్కన పెట్టాడు.

నా వైపు చూశాడు.

భయంతో రక్తం గడ్డ కట్టింది.

లేచి నిలబడ్డాడు. నా వైపు రెండడుగులు వేశాడు.

నా ప్రమేయం లేకుండా, రెండడుగులు వెనక్కు వేశాను.

అతడు నన్ను దాటి నడుస్తూ వెళ్లిపోయాడు.

నాకు పట్టలేనంత కోపం వచ్చింది. 'నేను రాహుల్‌ని సుజాతను తీసుకుని వెళ్తున్నాను. నీబారి నుంచి వాళ్లకి విముక్తినిస్తున్నాను. ఇకపై నీ నీడ కూడా వాళ్లమీద పడకూడదు' గట్టిగా అరిచానను కున్నాను. కానీ గొంతు బొంగురుపోయింది. మాట బలహీనంగా వచ్చింది.

వెళ్తున్న అతను ఆగాడు. సుజాతవైపు చూశాడు.

ఆమె భయంతో వణుకుతూ ఏడవ సాగింది.

కోపంలో, తొందరపాటుతో నేను చేసిన పొరపాటు అర్థమయింది. అతడి బలం ముందు నేనెందుకూ పనికి రాను.

సుజాత నుంచి నెమ్మదిగా దృష్టిని నా వైపు తిప్పాడు. అతడి పెదవులపై వ్యంగ్య పూరితమైన నవ్వు కదిలింది.

నెమ్మదిగా, గదిలో ఓ మూలకు వెళ్లి వంగాడు. నిటారుగా నిలుచున్న అతని చేతిలో గొడ్డలి, అంత గుడ్డి వెలుతురులోనూ తళుక్కుమంది.

సుజాతకాళ్లు ఎలా వేరయ్యాయో నాకు అర్థమయింది. నా గుండె జారిపోయింది.

భరించలేని భావన విద్యుత్తయి వొళ్లంతా పాకింది. పారిపోవాలనుకున్నాను. కానీ కాళ్లు కదలలేదు. అయినా ఎటు పారిపోతాను'.

గొడ్డలి పట్టుకుని నా వైపు రెండడుగులు వేశాడు.

అంతలోనే విచిత్రంగా నవ్వాడు. నావైపు వస్తున్నవాడు ఆగి, సుజాతవైపు కదిలాడు.

'ఏయ్... ఆగు'... వెర్రిగా అరిచాను. జరగబోయేది ఊహిస్తేనే నాకు తెలియని భయం కలుగుతోంది.

అతడు ఆగాడు. నెమ్మదిగా, అతి నెమ్మదిగా గొడ్డలి ఎత్తాడు. వేగంగా, అతి వేగంగా జరుగుతున్నది అర్థమయ్యేలోగా, సుజాత కూర్చున్న సోఫా చేతిమీద బలంగా గొడ్డలి దింపాడు.

సుజాత కెవ్వున కేక పెట్టింది.

సోఫాపై ఉన్న ఆమె చేతికి అంగుళం దూరంలో గొడ్డలి వేటు పడింది. సోఫా చెయ్యి రెండు ముక్కలయింది. అదే సుజాత చేయిపై పడి ఉంటే?

అతను గొడ్డలి అక్కడే పడేశాడు.

నా వైపు చూసి నవ్వాడు.

నేను వణికి పోతున్నాను.

'వెళ్లు. పది నిమిషాల్లో తిరిగి వస్తాను. నీ ప్రాణాలు రక్షించుకుంటావో, వీళ్ల ప్రాణాలు రక్షిస్తావో నీ ఇష్టం. పది నిమిషాలు...' అని నవ్వుతూ చీకట్లో కలిసిపోయాడు.

అతడు వెళ్లి పోవటంతో ఒక్కసారిగా నాకు జీవం వచ్చినట్టనిపించింది.

సుజాత దగ్గరకు పరుగెత్తాను. 'సుజాత, కమాన్... త్వరత్వరగా పోదాం' అన్నాను.

సుజాత తల అడ్డంగా ఊపింది. 'నన్నొదిలేయ్. రాహుల్‌ని తీసుకు వెళ్లు' అంది.

'అనవసరంగా వాదనలో సమయం వ్యర్థం చేయను. నేను రాహుల్‌ని తీసుకువస్తాను. సిద్ధంగా ఉండు' అంటూ లోపలకు పరుగెత్తాను.

రాహుల్ గాఢనిద్రలో ఉన్నట్టున్నాడు. ఊపిరి దీర్ఘంగా, బలంగా వస్తోంది!

'రాహుల్... రాహుల్' తట్టాను.

కదలిక లేదు.

కదిపాను.

మార్పులేదు.

చుట్టూ చూశాను. దగ్గరలో నీళ్లు కనిపించాయి. గబగబా పరుగెత్తి గ్లాసు నీళ్లు వొంపి రాహుల్‌పై చిలకరించాను.

ఎలాంటి స్పందనలేదు.

నా కంగారు పెరిగిపోతోంది. అతడు తిరిగి వచ్చేసరికి నేను ఇంకా అక్కడే ఉంటే.

ఏం జరుగుతుందో ఊహించాలంటేనే భయంగా ఉంది.

ఇక సమయం వ్యర్థం చేసి లాభం లేదు.

రాహుల్‌ని ఎత్తుకోవాలని ప్రయత్నించాను. ముందుకు తూలిపడ్డాను.

ఊహించనంత బరువుగా ఉన్నాడు. చూస్తే

ఎముకల పోగులా ఉన్నాడు. కానీ ఇంత బరువు ఎలా ఉన్నాడు.

ముందు గదిలోకి పరుగెత్తాను. చేతుల్లో ముఖం దాచుకుని కుళ్లికుళ్లి ఏడుస్తోంది సుజాత.

'సుజాత... రాహుల్ చాలా బరువుగా ఉన్నాడు' అన్నాను. నా గొంతు వణుకుతోంది.

'నువ్వు పారిపో... నీ ప్రాణాలు రక్షించుకో...' ఏడుస్తూ అంది సుజాత.

ఆమెని బ్రతిమిలాడే సమయం లేదు. అక్కడే ఉంటే ఇద్దరి ప్రాణాలకు ముప్పు.

అందుకే పారిపోవాలని నిశ్చయించుకున్నాను. బయటవీధి చివరలో నా కారు ఉంది. అయిదు నిమిషాలలో చేరుకోవచ్చు.

మరో మాటలేకుండా తలుపు వైపు అడుగులేశాను. షాక్ తగిలినట్టు ఆగిపోయా.

బయట అడుగుల శబ్దం వినిపించింది.

అప్పుడే పది నిమిషాలయి పోయాయా?

వెనక్కి తిరిగి సుజాత వైపు పరిగెత్తాను.

'సుజాత... వచ్చేస్తున్నాడు. దాక్కునే స్థలం ఉందా?'

సుజాత పై మెట్లవైపు చూపింది.

'నువ్వారా... ఇక్కడుంటే నిన్ను చంపేస్తాడు' అంటూ ఆమెని రెండు చేతులతో ఎత్తుకున్నాను. పెద్దబరువు లేదు.

మెట్ల వైపు రెండడుగులు వేసి ఆగిపోయాను. అక్కడే పడి ఉన్న గొడ్డలినీ తీసుకున్నాను. సుజాతను తీసుకుని మెట్ల వైపు పరుగెత్తాను.

చివరిమెట్టు ఎక్కుతుంటే, క్రింద కిర్రుమని తలుపు చప్పుడు వినిపించింది.

'వచ్చేశాడు'.

ఆ ఆలోచన మరింత బలమిచ్చింది.

ఒక్క అంగలో చివరిమెట్టెక్కి గదిలోకి దూకాను. చిమ్మచీకటిగా ఉంది. తలుపు వేసి, గొళ్లెం పెట్టాను.

సుజాతను క్రింద దింపాను.

కళ్లు చికిలించుకుని గదిలోకి చూశాను.

గది శూన్యంగా ఉంది. గది మధ్యలో వేదిక లాగా ఏదో ఉంది. అంతే తప్ప దాక్కునేందుకు ఎలాంటి వీలూలేదు.

ఇంతలో నా ఒళ్లు గగుర్పొడిచింది.

క్రిందమెట్లపై అడుగుపడ్డ శబ్దం వినిపించింది. ఒకో మెట్టు ఎక్కుతున్నట్టు తెలుస్తోంది.

బలమైన అడుగులవి. నిశ్శబ్దంలో ఆ అడుగుల శబ్దం మరింత భయంకరంగా వినిపిస్తోంది.

వణుకుతున్న చేతులతో గొడ్డలిఎత్తి పట్టుకుని తలుపుచాటున నుంచున్నాను. గొడ్డలి చేతిలో ఉన్నా భయం నన్ను బలహీనుడిని చేస్తోంది. గొడ్డలి శరీరానికి తగిలితే ఎలా ఉంటుంది?

బయట అడుగుల శబ్దం తలుపు బయట ఆగింది. దీర్ఘంగా ఊపిరి తీస్తున్నట్టు తెలుస్తోంది.

చెమటవల్ల గొడ్డలిపై పట్టు తప్పుతోంది. చెమట కళ్లల్లోకి జారి కళ్లు మండుతున్నాయి. గుండె దడదడ కొట్టుకోవటం వల్ల తల తిరుగుతోంది.

కిర్రుమంటూ తలుపు తెరచుకుంది.

ఊపిరి బిగబట్టాను.

ఎవరూ లోపలకు రాలేదు.

అలా గొడ్డలి ఎత్తి పట్టుకుని, ఎదురు చూస్తూ నుంచోవటం దుర్భరంగా ఉంది.

ఆ ఎవరో లోపలకు వచ్చేస్తే, ఏదో అయిపోతే బాగుండనీ టెన్షన్ ఉండదు కదా అనిపిస్తోంది.

హఠాత్తుగా ఏదో ఆకారం లోపలకు దూకింది.

ఊహించని ఆ కదలికకు బిత్తరపోయాను. గొడ్డలి బలంగా ఊపాను. కానీ గొడ్డలి గాలిలో ఊగింది. ఆ ఊపుకి ముందుకు తూలాను. ఒక పిడికిలి బలంగా నా గెడ్డం క్రింద తాకింది.

కళ్లముందు నక్షత్రాల విస్ఫోటనం జరిగింది. గాల్లోకి ఎగిరి క్రింద పడ్డాను.

చీకట్లో ఆకాశాన్ని తాకుతున్నట్టు అతడు నుంచుని ఉన్నాడు.

నన్ను చూసి నవ్వాడు. ఆ తరువాత సుజాత వైపు నడిచాడు.

చీకట్లో ఏం జరుగుతుందో తెలియలేదు. కానీ... ఏదో బలంగాదేన్నో తాకిన చప్పుడు వినిపించింది. ఒక చిన్న నిట్టూర్పు 'హాయ్' అని వినిపించింది.

ఏదో 'ఫట్' మంది.

నా కళ్ల ముందు చీకట్లు కమ్ముకుంటున్నాయి. అతడు నడుస్తూ వచ్చి నా పైన నిలబడ్డాడు.

ఇంతలో చేతికి చల్లగా ఏదో తగిలింది. అతికష్టం మీద చెయ్యివేసి చూశాను.

ఏదో నల్లటి ద్రవం....

వెర్రి ఆవేశం వచ్చింది.

అతడు వంగి, నన్నులేపి నిలుచోబెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. వెర్రి ఆవేశంతో కళ్లు మూసుకుని, పిడికిళ్లు బిగించివిసిరాను. నా చెయ్యి అదిరిపోయింది. నిప్పులో పెట్టినట్టు మండసాగింది.

కానీ దెబ్బ కీలకమైన స్థలంలో తగిలినట్టుంది. 'హాయ్' అంటూ నన్ను వదలి వెనక్కి పడిపోయాడతడు.

అతి కష్టంమీద లేచి నిలబడ్డాను. తల తిరుగుతోంది. ఒళ్లు తూలుతోంది. కాలు కదలటం కష్టంగా ఉంది.

అడుగు తీసి వేయబోతూ ఆగాను. కాలి చుట్టూ రక్తం మడుగు, చిక్కటి ఎర్రని రక్తం.

సుజాత!!!

కానీ ఏమీ ఆలోచించదలచుకోలేదు. అతడికి స్పృహ వచ్చి లేచేలోగా పారిపోవాలి.

తలుపు వైపు అడుగువేసి ఆగిపోయాను.

ఎదురుగా, చీకట్లో ఓ ఆకారం నిలుచుని ఉంది.

రాహుల్!!!

'రాహుల్... పద పోదాం. మీ అమ్మని చంపేశాడు రాక్షసుడు. నిన్ను, నన్ను చంపేలోగా వెళ్లిపోదాం' గబగబా అని రాహుల్‌వైపు చేయిసాచి ఆగిపోయాను.

రాహుల్ పెదవులపై భయంకరమైన నవ్వు ఉంది. అతని చేతులలో తళతళ మెరిసే గొడ్డలి ఎత్తి ఉంది. దాని బ్లేడు సన్నగా, షార్ప్‌గా ఉంది.

'రాహుల్... నేను... నిన్ను రక్షించటానికి...' మాట పూర్తి చేయలేక పోయాను.

భయంతో నాలిక తడబడింది. గొంతెండిపోయింది.

రాహుల్‌ని చేతిలోని గొడ్డలి వేగంగా దిగుతోంది.

*



## బికినీలో త్రిష?

త్రిష ఫీల్డుకి వచ్చి ఇన్ని సంవత్సరాలలో రకరకాల డ్రస్‌లు వేసుకుంది తప్ప బికినీ గురించి సీరియస్‌గా ఆలోచించలేదు. అయితే ఇప్పుడు బికినీ గురించి త్రిష తీవ్రంగా ఆలోచిస్తోందట! బికినీ వేసుకోవాలని అభిమానుల నుంచే కాకుండా దర్శక నిర్మాతల నుంచి కూడా తీవ్రమైన ఒత్తిడి వస్తుండడంతో త్రిష ఆలోచనలో పడిందట! దీనికి తోడు బికినీ విషయంలో త్రిష బాయ్ ఫ్రెండ్ (ఎవరో ఊహించే ఉంటారు. అతనే శింబు) కూడా పాజిటివ్‌గా స్పందించినట్లు సమాచారం! అందరికంటే కూడా కావలసిన వారి దగ్గర నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో అవసరం అయితే బికినీ ధరించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని తన దర్శక నిర్మాతలకు చెప్పిందట! త్వరలో బికినీలో త్రిషను చూడవచ్చని ఫిలింనగర్‌లో పుకార్లు షికారు చేస్తున్నాయి.